నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,8 జూన్ 2024

టిడ్కో గృహాలు అర్హులకు త్వరితగతిన అప్పగించాలి

- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పరాకాష్టగా నిలిచిన టిడ్కో ఇళ్లను అర్హులైన వారికి త్వరితగతిన పూర్తి చేసి అప్పగించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. తాడేపల్లిగూడెంలోని ఆయన నివాసం వద్ద ఇంజనీర్లతో ఆయన శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కువ ఇళ్ల పరిస్థితి, మౌలిక సదుపాయాల కల్పన, పూర్తికాని గృహ సముదాయాలపై ఆయన ఆరా తీశారు. అర్హులైన వారందరికీ పూర్తయి ఇళ్లను త్వరితగతిన ఇవ్వాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

– వర్షాకాలం ఇబ్బంది రానివ్వద్దు –ఎర్ర కాలువ కింద ఉన్న నందమూరి అక్విడేట్ వద్ద పెరిగిపోయిన ఇసుక మేటలను వెంటనే తీయించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి ఇరిగేషన్ అధికారులకు సూచించారు. రాబోయేది వర్షాకాలం కావడంతో ఎగువ నుంచి వచ్చే వరద నీరు కిందకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని నిధుల విషయంపై తాను కలెక్టర్ తో మాట్లాడానని తెలిపారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పనులు మొదలు పెట్టించే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఏమాత్రం ఇబ్బంది కలిగిన సహించేది లేదని స్పష్టం చేశారు.

ముమ్మరంగా ఆకస్మిక తనిఖీలు

- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత
- పిల్లలపై పనిభారం వద్దు - బాల్యవివాహాలు అరికడదాం

ఏలూరు,మేజర్న్యూస్: బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన మన అందరి బాధ్యత అని,బాలలకు స్వేచ్ఛా వికాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో బాగంగా ప్రధానంగా పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్స్‌పై దృష్టి సారించాలన్నారు. పొగాకు హార్ వెస్టింగ్ పనుల్లో కూడా ప్రధానంగా చింతలపూడి,లింగపాలెం తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించాలన్నారు.

జంగారెడ్డిగూడెం,లింగపాలెం, చింతలపూడి,పెదవేగి ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ గెలలు తీసేందుకు వచ్చే వలస కుటుంబాలకు చెందిన పిల్లలకు వారిబాషలో విద్యాభోదన అందించాలన్నారు. ఆదివారంపూట చేపల మార్కెట్‌లో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. ఏలూరు పవర్ పేట ప్రాంతంలో మేదర కాలనీల్లో కార్మికశాఖ, విద్యా, పోలీస్ బృందం పర్యటించి బాలకార్మికులకు తావులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.కె.వి బులికృష్ణ,జె.జె.బోర్డు,ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ బి.రచన, కార్మికశాఖడిప్యూటీకమీషనరుపి.శ్రీనివాస్,డిఆర్డిఏ పిడిడా.ఆర్.విజయ రాజు,ఐసిడియస్ పిడి కె.పద్మావతి,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్.త్రినాథరావు,డిఇఓ కె.అబ్రహాం,సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, డియంహెచ్ఓడా.శర్మిష్ఠ,సమగ్ర శిక్షాభియాన్ఎపిసి బి.సోమశేఖర్, మున్సిపల్ కమిషనర్ఎస్.వెంకటకృష్ణ, కమిటీ సభ్యులు కట్టా సత్య నారాయణ, కూనకృష్ణారావు, బి.చంద్రశేఖర్ ,పి.వెంకటేశ్వరరావు, ఆల్ఫార్డ్‌జేవిఆర్,ఎస్‌రవిబాబు,రాజేశ్వరరావు,డి.పద్మ,డిసిపివో సూర్య చక్రవేణి, ఇన్స్పెక్టర్ఆఫ్ పోలీస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల రుణం తీర్చుకునేలా పనిచేస్తా

ఇది చారిత్రాత్మక విజయం : ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు,మేజర్న్యూస్: నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల రుణం తీర్చుకునేలా అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తానని పాలకొల్లు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన సందర్భంగా శుక్రవారం తన కార్యాలయంలో పెద్ద సంఖ్యలో నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలు,టిడిపిజనసేనబిజెపి శ్రేణులు,అభిమా నులు, అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమి విజయం చారిత్రాత్మకమైనదన్నారు. రాష్ట్రంలో నియంత జగన్ రాక్షస పాలనపై అన్ని వర్గాల ప్రజల వ్యతిరేకతేకూటమి అధికారంలోకి రాబోతుం దన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీల మేలు కలయికను ప్రజలందరూ ఆశీర్వదించారన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు,దేశ ప్రధానిగా నరేంద్రమోడీ అధికారం చేపట్టబోతున్న సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు శుభాకాంక్షలు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సేవకునిగానే పని చేస్తానని తెలిపారు.

ఆహ్లాదంగా ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : గత 24 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం విద్యార్థులకు ఎంతో ఆహ్లాదాన్ని నింపింది. ముదినేపల్లి తృతీయ శ్రేణి శాఖా గ్రంధాలయంలో ముగింపు సందర్భంగా లిటిల్ ఫ్లవర్ఇఎంస్కూల్‌రిటైర్డ్‌టీచర్స్ పాండురంగా రావు , మల్లికార్జునరావు పాల్గొన్నారు. 24 రోజులుగా విద్యార్థిని విద్యార్థులకు పాటలు , పద్యాలు వివిధ రకాలైన ఆటల పోటీలు నిర్వహించడంజరిగింది.ఇందులోవిజేతలకుప్రథమ ,ద్వితీయ, తృతీయబహుమతులు,ధృవీకరణపత్రాలుప్రతిరోజుహాజరైన విద్యా ర్థులకు ప్రోత్సహ బహుమతులుఅందజేశారు.ఈ కార్యక్రమంలో పరసా అంకిత , లైబ్రేరియన్ ఎం శ్రీదేవి,సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బడేటి చంటికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బృందం సత్కారం

ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు ,సిబ్బంది నూతనంగా ఎన్నికయిన ఏలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ కళాశాల భవన నిర్మాణానికి ప్రభుత్వ నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. కళాశాలకు సంబంధించిన అన్ని అంశాల గురించి త్వరలో ఒకసారి విపులంగా చర్చిద్దామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సిపిడిసి సభ్యులు ఎల్ వెంకటేశ్వరరావు,అధ్యాపకులు వి వెంకట్ రావు,డా.ఎం రాంబాబు, డా.ఎం విజయ్ కుమార్,ఎస్ పరమేశ,టివిఎస్ పద్మావతి,ఎం కృష్ణ చైతన్య,టివి దుర్గా ప్రసాద్, డా.పి కావ్య శ్రీ అధ్యాపకేతర సిబ్బంది కె శ్రీనివాస్, అన్నాదురై పాల్గొన్నారు.

టిట్కో ఇళ్ల వద్ద మహిళను రాగింగ్ చేసిన ఆకతాయిలు

పాలకొల్లు,మేజర్న్యూస్: పెంకెళ్ళపా డు రోడ్డు నందు టిడ్కో ఇంటికి వెళుతున్న ఒక మహిళను మద్యం సేవించి ఇద్దరు యువకులు ఆమె వెంట పడి ర్యాగింగ్ చేసినట్లు ఆమె తెలిపింది,ఆమె పోలీసులకు ఫోన్ చేయగా సమాచారం అందుకున్న పోలీసులు ఆ ప్రాంతానికి వచ్చి విచారించగా ఇద్దరిలో ఒక వ్యక్తి నాగేశ్వరరావు దివ్యాంగుడు మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు చెప్పారు.

ఏపీ అభివృద్ధి ఎన్డీఏతోనే సాధ్యం

- అందుకే ప్రజలు భారీ మెజార్టీ కట్టబెట్టారు
- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి

ఏలూరు,మేజర్ న్యూస్: ఎన్డీఏ కన్వీనర్ గా మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నిక అయినందుకు బిజెపి జిల్లా కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి బిజెపి శ్రేణులు సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వంతోనే ఏపీ అభివృద్ధి సాధ్యం అని, రాష్ట్ర ప్రజలందరూ అభివృద్ధి, అవినీతి లేని పాలన, తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్డీఏ కూటమికి ఓటు వేశారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్ డిఏ కూటమి కన్వీనర్‌గా ప్రధాని నరేంద్ర మోడీని భాగస్వామ్య పక్షాలు ఎన్నుకున్న సందర్భంగా శుక్రవారం ఏలూరులోని జిల్లా బిజెపి కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గారపాటి సీతారామాంజనేయ చౌదరి పాల్గొని,మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా నెలకు రెండు సార్లు బటన్ నొక్కుతూ ప్రచారం చేసుకుంటే ప్రజలు ఎంతో ఓపికతో ఐదు సంవత్సరాల వేచిచూసి ఒక్కసారే తమ బిడ్డల భవిష్యత్తు కోసం ఎన్‌డిఏ బటన్ నొక్కారని అన్నారు. నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని ప్రజలు భావించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నడపన ధాన భాస్కర్, దెందులూరు నియోజకవర్గం కన్వీనర్ గుమ్మడి చైతన్య, ఏలూరు నియోజకవర్గ కన్వీనర్ గాది రాంబాబు,స్టేట్ కౌన్సిల్ నెంబర్ నాగం శివ,దెందులూరు మండల అధ్యక్షులు బుజ్జి గోపాల్, లింగపాలెం మండల అధ్యక్షులు సుబ్రమణ్య వర ప్రసాద్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కుసుమ, పసుపులేటి మనోహర్ ప్రసాద్, గణపతి, వెంకట నాగేశ్వరరావు, జిల్లా కార్యాలయ ఇంచార్జ్ కామేష్ పాల్గొన్నారు.

అప్పడ వైస్ చైర్మన్ పదవికి వడ్డి రఘురాం రాజీనామా

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: ఏపీ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కి తన రాజీనామా లేఖను సమర్పించిన వడ్డీ రఘురామ్ నాయుడు. ఏపీ ప్రభుత్వ జీవో ప్రకారం 2026 మార్చి వరకు అప్పడా వైస్ చైర్మన్ గా కొనసాగే అవకాశం ఉన్నప్పటికిని స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను నమ్మి ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ ఆధారిటీకి వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించారని,ఆక్వా అభివృద్ధి కోసం చేస్తున్న కృషికి మెచ్చి మరొక రెండేళ్లు 3 మార్చి 2026 వరకు కొనసాగేలా ఉత్తర్వులు అవకాశం కల్పించారన్నారు. ఇందుకు జగన్మోహన్ రెడ్డి కి ఎంతగానో ఋణపడి ఉన్నానన్నారు. ఆక్వా రంగానికి సంబంధించి ఎటువంటి సమస్యలు జగన్మోహన్ రెడ్డికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి ఆక్వా అభివృద్ధికి సహకరించా రన్నారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ ఆక్వా రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యుత్ సబ్సిడీ ద్వారా 3420 కోట్లు ఆక్వా రైతులకు అందచేసారని,ఆక్వా రంగానికి ఇబ్బంది లేకుండా 13 ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఆక్వా జోన్ పరిధిని విస్తరించి రైతులకు మేలు చేశారన్నారు. అప్పడా ద్వారా ఎప్పటికప్పుడు సీడ్ ఫీడ్ ధరలను నియంత్రిస్తూ ఆక్వా రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఇప్పటివరకు తనకు ఎంతగానో సహకరించిన ఆక్వా రైతు సోదరులకు కృతజ్ఞతలు తెలియచేసారు.

చిన్న వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయానికి శుక్రవారం ఉదయం గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు విచ్చేశారు. ఆయనకు ఆలయ అధికారులు పండితులు పూర్ణకుంభ స్వాగతం పలుకుగా బంగారు వాటిన ప్రవేశించి స్వామివారిని అలివేలుమంగా పద్మావతి అమ్మవార్లనుదర్శించుకునిప్రత్యేకపూజలునిర్వహించుకున్నారు. అనం తరం ఆలయముఖమండపంలో పేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేష వస్త్రాలను కప్పి ప్రసాదాలను అందించారు. దేవాలయఈవోవేంద్ర త్రినాథరావు స్వామివారి జ్ఞాపికను అందించారు. ఈ క్రమంలో టిడిపి నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులుకార్యకర్తలుఅభిమానులు ఉన్నారు.అనంతరం మండలంలోని పలు గ్రామాలలో విజయోత్సవ బైక్ ర్యాలీని నిర్వహించారు.

నా గెలుపు కోసం కృషి చేసిన అందరిది ఈ విజయం

- ఎమ్మెల్యే చింతమనేని

పెదవేగి,మెజర్న్యూస్ : పెదవేగి మండలం దుగ్గిరాలలోని దెందులూరుఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం దెందులూరు సహా ఏలూరు జిల్లాలోని పలు నియోజకవర్గాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి చింతమనేని ప్రభాకర్ కి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలుపటానికి వచ్చిన ప్రజలందరికీ చింతమనేని ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది తన ఒక్కడి విజయం మాత్రమే కాదని, తన విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి విజయం చెబుతుందని అన్నారు.తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరి విజయం అని తెలిపారు. గత ఐదేళ్ల కాలంగా వైసిపి ప్రభుత్వ రాక్షస పాలనలో టిడిపి కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. ఇకపై అవినీతి పాలన అంతమైందని ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామన్నారు.

బాధ్యతగా పని చేస్తాం

ప్రజల ఆశీర్వచనాలే మా విజయాలు - ఎమ్మెల్యే బొలిశెట్టి

భీమవరం,మేజర్ న్యూస్: ప్రజలు కనీవినీ ఎరుగనిరీతిలో ఆశీర్వదించి గెలిపించారని, ప్రజలకు అండగా నిలబడి బాధ్యతగా పని చేస్తామని తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు)ను కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే బొలిశెట్టిని ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క జనసేన పార్టీ మాత్రమే దేశంలో 100 శాతం విజయం సాధించిందని, అధినేత పవన్ శ్రమ ఎంతో దాగి ఉందని, ఉమ్మడి జిల్లాలో అధ్యక్షులు చినబాబు ఎంతో శ్రమించి పని చేసారని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు చినబాబు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఏ విధంగా నిలబడుతుందే చేసి చూపుదామని అన్నారు. క్షేత్రస్థాయిలో జన సైనికులు, వీర మహిళలు నిలబడిన తీరు అద్భుతమని, ఈ గెలుపు మనందరి మీదా బాధ్యత పెట్టిందన్నారు.

జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే బొలిశెట్టి భేటీ

భీమవరం,మేజర్ న్యూస్: పశ్చిమగో దావరి జిల్లా భీమవరం నందు జిల్లా కలెక్టర్,జిల్లా మెజిస్ట్రేట్ సుమిత్ కుమార్‌ని మర్యాద పూర్వకంగా ఎంఎల్ఏ బొలిశెట్టి శ్రీనివాస్ శు క్రవారం కలిశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం సమస్యలు వివరిస్తూ పలు అంశాలపై సుదీర్ఘంగా 30 నిమిషాలకు పైగా చర్చించారు.త్వరలో నియోజకవర్గ పనులు చేపట్టాలని జనసేన పార్టీ ఉమ్మడి ఎంఎల్ఏ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు ముగింపు

ద్వారక తిరుమల,మేజర్ న్యూస్: స్థానిక శాఖా గ్రంధాలయం నందు గత నెల 15వ తేదీ నుండి ఆ నెల 7వ తేదీ వరకు స్కూల్ విద్యార్థులకు, వివిధ అంశాలలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం,9.30. ని. లకు నిర్వహించారు.24 రోజులు పాటు నిర్వహించిన ఈ కార్యక్రమాలలో,విద్యార్థులు గ్రంధాలయంలో ఉన్న పుస్తకాలు పుస్తక పఠనం చేసి సమీక్షలు రాయడం, కథలు పుస్తకాలు చదివి చెప్పడం,స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలు,వారు చేసిన సేవలు, త్యాగం గుర్తించడం,డ్రాయింగ్,బొమ్మలు వేయడం, పాటలు పాడటం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాలలో ప్రతి రోజు పాల్గొని,బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించి, గ్రంథాలయ అధికారిని బంగారు పాప వారికి సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమములో గ్రంధాలయ సహాయకురాలు బట్టు మణి,పాఠకులు పాల్గొన్నారు.

చిన్న వెంకన్న సేవలో హైకోర్టు జడ్జి సుజాత

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయానికి శుక్రవారం ఉదయం విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి వట్టిపోయిన సుజాతకు ఆలయ అధికారులు పండితులు పూర్ణకుంభ స్వాగతం పలుకుగా ప్రదక్షిణలు అనంతరం బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేష వస్త్రాలను తీర్ద ప్రసాదాలను అందజేశారు.

పార్టీలు వేరైనా ప్రోటోకాల్ కు ప్రాధాన్యత

- ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి : ఎమ్మెల్యే పితాని

పెనుమంట్ర,మేజర్న్యూస్ : ప్రజల ఓటుహక్కుతో గెలుపొంచిన ప్రజాప్రతినిధులను గౌరవించవలసిన బాధ్యత మనపై ఉందని ప్రోటోకాల్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఇవ్వాలని, నాలుగు మండలాల్లోనూ జెడ్పిటిసిలకు ఎంపీపీలకు చాంబార్ ఏర్పాటు చేయాలని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం పోడూరు మండలం కొమ్ము చిక్కాల స్వగృహంలో ఎమ్మెల్యేగా ఎంపికైన పితాని సత్యనారాయణ ను కలిసి అభినందించేందుకు వచ్చిన అధికారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు ఏమైనా ప్రజాప్రతినిధులను ప్రాధాన్యత కల్పించాలని ప్రోటోకాల్ విస్మరిస్తే చర్యలు తప్పవని అన్నారు. అలాగే తాగునీరు, పారిశుద్ధ్యం,ప్రజాఆరోగ్యంపట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక దృష్టిసారించి విషజ్వరాలు అంటు వ్యాధులపై సర్వేలు చేపట్టాలని కోరారు. కొన్ని శాఖల్లో గత ప్రభుత్వంలో పనిచేసిన పనులకు పాత తేదీలు వేసి ఎం బుక్ రికార్డ్ చేసి బిల్లుల కోసం ట్రెజరీలకు పంపుతున్నారని తన వద్ద సమాచారం ఉందన్నారు. చర్యలు చేపట్టిన వారిపై సస్పెన్షన్ వేటు పడుతుందని హెచ్చరించారు. పెనుమంట్ర పెనుగొండ పోడూరు ఆచంట మండలానికి సంబంధించి మండల తహసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, సచివాలయ సిబ్బంది,ఐకెపి అధికారులు, మండల విద్యాశాఖ ఐసిడిఎస్ అధికారులు, పితాని సత్యనారాయణ కలిసి పుష్పగుచ్చాలతో అభినందించారు.

విద్యార్థులకు ఇంటెన్షిప్ సర్టిఫికెట్లు జారీ

పాలకొల్లు,మేజర్ న్యూస్: శ్రీ స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), పాలకొల్లు నందు గల ప్రముఖ డయాగ్నస్టిక్ లాబరేటరీ శ్రీ విజయ డయాగ్నస్టిక్స్ సెంటర్ మధ్య కుదిరినఅవగాహన ఒప్పందంలో (ఎంఓయు) భాగంగా శుక్రవారం కళాశాల నందు ఇంటెన్షిప్ మూల్యాంకనం పూర్తి చేసి విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి,శ్రీ విజయ డయాగ్నస్టిక్స్ సెంటర్ అధినేత కొమ్ముల మురళి ,కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ,అధ్యాపక సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ వై.ఎన్.కళాశాలలో స్కాలర్ షిప్ దరఖాస్తుల పరిశీలన

నర్సాపురం,మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ వై.ఎన్. కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను శ్రీ వై ఎన్ డిగ్రీ కళాశాల, జి వి.ఆర్ బి.ఈడికళాశాలలో విద్యార్థిని విద్యార్థుల స్కాలర్ షిప్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారత అధికారి జి.వి.ఆర్.కె.ఎస్. గణపతి రావు, పట్టణ సహాయక సాంఘిక సంక్షేమ అధికారిని కె.బాలు సాధన బృందం ఆధ్వర్యంలో ఈ తనిఖీని నిర్వహించి దరఖాస్తుల న్నింటిని క్షుణ్ణంగా పరిశీలించామని, ఏటువంటి అవకతవకలు లేవని,కళాశాల ఇచ్చిన సమాచారానికి ఇక్కడ ఉన్న దరఖాస్తుల సమాచారానికి సరిపోయాయని, విద్యార్థుల ఖాతాలన్ని చాలా పారదర్శకంగా ఉన్నాయనిఅన్నారు. ఈ బృందం విద్యార్థినీ,విద్యార్థులను కూడా కలసి వివరాలను తెలుసుకుని,వారి,వారి ఒరిజినల్ సర్టిఫికెట్లను కూడా పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.చినమిల్లి సత్యనారాయణ రావు, కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ డా.జి.ఎస్. వి.ఎస్. సాయిబాబా, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, బి.ఈడి. కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.శాంతి,కళాశాల కార్యాలయ పర్యవేక్షకుడు తోట ఏడుకొండలు, కళాశాల కార్యాలయ సిబ్బంది సి.హెచ్.బాలరాజు, భవాని, ప్రభావతి, నాగేంద్ర, రవీంద్ర, జానుపాముల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాయకర్‌కు పలువురు శుభాకాంక్షలు

నర్సాపురం,మేజర్ న్యూస్: ఎమ్మెల్యేగా ఎన్నికైన బొమ్మిడి నాయకర్ కు శుక్రవారం పలువురు ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నేతలు, ప్రభుత్వ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు జనసేన పార్టీ కార్యాల యం లో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. టౌన్ ప్లానింగ్ అధికారి శేషగిరి,ఆర్ఐ నానాజీ,మున్సిపల్ డిఈ,ఇతర సిబ్బంది కలిశారు.మండలంలోని రుస్తుం బాధ పంచాయతీ సర్పంచ్ బందెల భారతి, రవీంద్ర కుటుంబ సమేతంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణానికి చెందినదళిత నాయకుడు కొల్లాబత్తుల నరసింహారావు బొమ్మిడి నాయకర్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం

ఏలూరు,మేజర్ న్యూస్: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ, ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ఎంతో ఘనంగా ముగిసింది. ముగింపు సభకు ముఖ్య అతిథిగా పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చీర్ల పద్మశ్రీ అధ్యక్షత వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం శేఖర్ బాబు సభను ప్రారంభించారు. సభను ఉద్దేశించి కార్యదర్శి ఈ"సమ్మర్ క్యాంపు" నకు క్రమం తప్పకుండా హాజరైన చిన్నారులను,వారి తల్లితండ్రులను అభినందించారు. చైర్ పర్సన్ సభను ఉద్దేశించి ముందుగా చిన్నారులకు అభినందనలు తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో వివిధ అంశాలపై చిన్నారులకు శిక్షణ అందించిన రిసోర్స్ పర్సన్స్ అభినందించారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో క్రమం తప్పకుండా హాజరైన విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్,బహుమతులు చైర్ పర్సన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ రామకృష్ణ మృతి

- సంతాపం తెలిపిన ప్రజా ప్రతినిధులు,కళాకారులు,జర్నలిస్టులు

కామవరపుకోట,మేజర్ న్యూస్: జిల్లాలోని సీనియర్ జర్నలిస్టులలో ఒకరైన తాడిగడప రామకృష్ణ (రాము) మృతి పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, కళాకారులు జర్నలిస్టులు, ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామకృష్ణ గత 20 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ సూర్య ,విశాలాంధ్ర దిన పత్రికలలో తనదైన శైలిలో సమాజానికి మేలు కలిగే వార్తలను అందించడంలో దిట్ట అని పలువురు కొనియాడారు. స్థానిక అభ్యుదయ భట్రాజుల సంక్షేమ సంఘం కార్యదర్శిగా రామకృష్ణ కొనసాగుతున్నారు. రామకృష్ణ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. రామకృష్ణకు భార్య, కుమారుడు,కుమార్తె ఉన్నారు. రామకృష్ణ తండ్రి టీవీఎస్ రాజు కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడుగా,ప్రజానాట్య మండలి కళాకారుడుగా కొనసాగుతున్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు,మాజీ జడ్పిటిసి గంట సుధీర్ బాబు,మాజీ సొసైటీ అధ్యక్షులు ఘంటా సత్యంబాబు, సాయిన కనకరాజు, ఉప సర్పంచ్ నెక్కలపు సూర్యనారాయణ ,కోనేరు బుజ్జియ్య,సిపిఐ నాయకులు డేగ ప్రభాకర్ రావు,మన్నవ కృష్ణచైతన్య,ఎం వసంతరావు,బండి వెంకటేశ్వరరావు, ఉప్పులూరి హేమ శంకర్,జనసేన నాయకులు బొబ్బిలి వీరబాబు,మానవత సీనియర్ సభ్యులు షేక్ ఇబ్రహీం,తోకల రాజేష్, పాత్రికేయ మిత్రులు వేణు,లక్ష్మయ్య, పాపారావు, మురళి,లక్ష్మీనారాయణ, భూషణం,వీరమల్ల మధు, భట్రాజుల సంఘ పెద్దలు కలిదిండి పొలం రాజు వెంకట నరసరావు చిట్టి రాజు చిన్న చిట్టి రాజు తాడిగడప పుల్లంరాజు ఏలూరు నాగరాజు ప్రజా కళాకారులు సబ్బి కనకారావు, వీరమల్ల సత్యనారాయణ,తదితరులు రామకృష్ణకు కన్నీటి వీడ్కోలు పలికారు.

ప్రజల ఆకాంక్షల మేరకే కూటమి పాలన

-కూటమి నేతల స్పష్టీకరణ

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : గత ప్రభుత్వ వైఫల్యాలతో విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమికి విజయం చేకూర్చడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగిస్తుందని టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్లు నరసింహరావు , జనసేన మండల అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ , నియోజవర్గ ఫోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కొడాలి వినోద్ నివాసంలో ఆయన అధ్యక్షతన కూటమి విజయోత్సవ సభను ముదినేపల్లిలో నిర్వహించారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న కాలంలో కూటమి బంధం చివరివరకు కొనసాగాలని , గ్రామస్థాయిలో అభివృద్ధి , సంక్షేమానికి అందరూ సంయుక్తంగా కృషి చేయాలన్నారు. ఎలాంటి విబేధాలు లేకుండా కలసికట్టుగా ప్రజలకు మంచి పాలన అందించేందుకు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తో ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పరసా విశ్వేశ్వరరావు,దారం సుధ,జాస్తి రాజా,నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు దావు నాగరాజు ,నాయకులు ఏ ఎన్ బాబు,పోసిన పాండురంగారావు,మెడేపల్లి హనుమాన్ ప్రసాద్ ,పద్మ,రౌతు మాధవి,పంతగాని సురేష్,భూపతి రవీంద్రకార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బడేటి చంటిని సత్కరించిన కాపు సేవా సంఘం

ఏలూరు,మేజర్ న్యూస్: భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ని కాపు సంక్షేమ సేవాసంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీరాములు సారథ్యంలో పలువురు ప్రముఖులు సత్కరించారు.ఈ సందర్భంగా పులి శ్రీరాములు మాట్లాడుతూ 62,388 ఓట్ల ఆధిక్యతతో బడేటి చంటి రికార్డు సృష్టించారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కానాల రామకృష్ణ ,ప్రముఖ సివిల్ ఇంజనీరు మోటేపల్లి చంద్రశేఖర్,ఎఎంసి మాజీ చైర్మన్ పూజారి నిరంజన్,మాజీ వైస్ ఛైర్మన్ లింగిశెట్టి శశికుమార్,ఎవో వెంకటేశ్వర రావు,ప్రముఖ వాణిజ్యవేత్తలు,చెరుకుతోట రామలక్ష్మణులు,దండిపాటి జగన్మోహన రావు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నడపన దాన భాస్కర్ కార్పొరేటర్ కర్రి శ్రీనివాస్,రాయల్ స్టార్ ఫంక్షన్ హాలు అధినేత జగన్,ప్రముఖ న్యాయవాదులు నిమ్మల జ్యోతికుమార్,నరహరిశెట్టి రమేశ్ చంద్ర,కాపుసంక్షేమ సేవాసంఘ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు వాసా రాజు,పెద్ద సంఖ్యలో కాపు సంక్షేమ స్టీరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డిసిసిబి మొబైల్ ఎటిఎం సేవలు వినియోగించుకోవాలి

ఏలూరు,మేజర్న్యూస్: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు,ఏలూరు సెంట్రల్ ఆఫీసు నందు నూతన మొబైల్ డిమాన్స్ట్రేషన్ వ్యాన్ (మొబైల్ ఎటిఎం) ను ఏలూరు పర్సన్ ఇన్ చార్జి కమిటి చైర్ పర్సన్ ,జిల్లా జాయింట్ కలెక్టరు బి.లావణ్య వేణి శుక్రవారం ప్రారంభించారు. అందరు బ్యాంకు ఖాతాదారులు, రైతుసోదరులు,ప్రజలకు ఎ.టి.యం వినియోగించు కోనుట మరియు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కొరకు ఈ మొబైల్ డిమాన్స్ట్రేషన్ వ్యాన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు జెసి బి.లావణ్యవేణి తెలియచేసారు.సేవలుఅందరు వినియోగించుకోనవల సిందిగా ఆమె కోరారు.ప్రస్తుతమూ అందుబాటులోనున్న రెండు మొబైల్ డిమాన్స్ట్రేషన్ వ్యాన్‌లకు అదనంగాఈవ్యాను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోనిఅన్ని మారుమూల గ్రామాలలోని ఖాతాదారులకు లబ్దిచేకూర్చుటకుమరిన్నిఅందుబాటులోకి తీసుకురా గలమని తెలియజేశారు. అనంతరం బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జి కమిటి సమావేశం జాయంట్ కలెక్టర్ బి.లావణ్యవేణిఅధ్యక్షతనజరిగింది.ఈ కార్యక్రమునకు బ్యాంకుపర్సన్ఇన్‌చార్జిలు,బ్యాంకు సి.ఇ.ఒ డా.బి.శ్రీదేవి,నాబార్డు డి.డి.యం టి.అనిల్ కాంత్,బ్యాంకు సీనియర్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వైసీపీ వార్డు సభ్యులు టిడిపిలో చేరిక

పెనుగొండ,మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పొందిన నేపథ్యంలో వైసీపీ నుండి ముగ్గురు గ్రామ వార్డు సభ్యులు తెలుగుదేశం పార్టీలో పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో పెనుగొండ 2వ వార్డ్ మెంబర్ చేవూరి శ్రీదేవి,12వ వార్డ్ మెంబర్ దొమ్మెటి దేవి,15వ వార్డ్ మెంబర్ మేడపాటి నీలిమ చేరారు.దీంతో పెనుగొండ గ్రామపంచాయతీ మెజార్టీ వార్డు సభ్యులు సంఖ్యకు చేరుకుంది. పెనుగొండ గ్రామపంచాయతీలో 20 వార్డులు ఉండగా ఆరుగురు టిడిపి వార్డు సభ్యులు, ఇద్దరు జనసేన వార్డు సభ్యులు ఉన్నారు. దీంతో వైసిపి ఉప సర్పంచ్ హవా నిన్నటి వరకు కొనసాగింది.దీంతో తెలుగుదేశం పార్టీ సర్పంచ్ ఉన్నప్పటికీ తీర్మానాల్లో వైసీపీ దే ముందంజ. కొత్త పరిణామాలతో పెనుగొండ గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ మెజార్టీ సాధించినట్లయింది.

ఎమ్మార్వీఎస్ మూర్తి కథకు ప్రథమ బహుమతి

పెనుగొండ,మేజర్ న్యూస్: పెనుగొండకు చెందిన కవి, కథా రచయిత ఎమ్మార్వీ సత్యనారాయణ మూర్తి కథ 'గంగరావి చెట్టుకి,కథా వేదిక వారు నిర్వహించిన జాతీయస్థాయి కథల పోటీలో, ప్రథమ బహుమతి పొందినది.శుక్రవారం మూర్తి విలేకరులతో మాట్లాడుతూ, కథా వేదిక వారు నిర్వహించిన కథల పోటీలో,తన కథ గంగరావి చెట్టు'కి ప్రథమ బహుమతి వచ్చినట్టు నిర్వాహకులు నవీన్ చంద్ర (కెనడా) సమాచారం పంపారని తెలిపారు.300 కి పైగా కథలు రాసి,ఎన్నో అవార్డులు పొందిన సత్యనారాయణ మూర్తిని,స్థానిక ఎస్.వి. కె.పి.అండ్ డాక్టర్ కెఎస్ రాజు డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు, త్యాగరాజు గానసభ అధ్యక్షురాలు డాక్టర్ కె. అన్నపూర్ణ,పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్యే బడేటి చంటికి శుభాకాంక్షలు

ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక పాండురంగ థియేటర్ శ్రీశ్రీశ్రీ కనకదుర్గ రెడీమేడ్ యూనియన్ అధ్యక్షులు గోపి, నాయకులు. రాష్ట్ర తెదేపా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జాలా బాలాజీ ఏలూరు టిడిపి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిచిన బడేటి రాధాకృష్ణయ్య (చంటి)కి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బడేటి చంటి పాలనలో ఏలూరు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పొందవచ్చు

- కమిషనర్ వెంకటేశ్వరరావు

నరసాపురం,మేజర్ న్యూస్ : గ్రంథాలయాల ద్వారా ఎంతో విజ్ఞానాన్ని పొందవచ్చునని, ప్రపంచంలో ఎంతోమంది మేధావులు గ్రంథాలయాల్లోని పుస్తకాలు చదివి అభివృద్ధి అయ్యారని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వర రావు అన్నారు.ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందుమే నెల 15వ తేదీ నుండి ఈనెల జూన్ 7వ తేదీవరకు వేసవిశిక్షణ తరగతులు నిర్వహించారు.ముగింపు సభ అల్లూరి సాంస్కృతి కేంద్రం నందు ఏర్పాటు చేయబడింది. ఈ ముగింపు సభకు శాస్త్రవేత్త రంగనీడి సుబ్బారావు అధ్యక్షతవహించగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావుపాల్గొని మాట్లాడారు. ఈ ప్రథమ శ్రేణి గ్రంథాలయం పిల్లలకు పెద్దలకు విజ్ఞానాన్ని పెంచే విజ్ఞాన సూర్య, స్లిప్ టెస్ట్ లాస్యగౌరి, క్రాఫ్ట్ నవ్య శ్రీ,యశ్విత ,హెప్సిబా,హర్ష ,కార్తీక్ వివేకానంద, సన,రూపతదితర విద్యార్థులకు పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతులు ప్రశంసా పత్రాలు కమిషనర్ అందజేశారు.రిసోర్స్ పర్సన్స్ నుసేవలందించినందుకు గానువారిని అభినందించి సన్మానంచేశారు.ఈ శిక్షణ తరగతులను విజయవంతంగా జరిగించినందుకు గ్రంథాల అధికారిణి అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అల్లూరిసాంస్కృతి కేంద్రం అధినేత బాబు శ్రీ,పండత్రి నాథ్ , రెడ్డప్పధావేజి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సత్యవతి, ట్రెజరర్ సూర్యకుమారి, కృష్ణమూర్తి, లైన్స్ క్లబ్ చైర్మన్ నళిని దేవి, బాబురావు డాక్టర్ రాజేంద్రప్రసాద్, చిన్నమిల్లి శ్రీనివాస్,సుధీర్ మోహన్ సూర్య బాబు ,ఆత్మూరి రమ సంజు డాన్స్ అకాడమీ,పొన్నాడ సుబ్రహ్మణ్యం, పద్మావతి,జె.శ్రీనివాస్,టికృష్ణ,సిహెచ్శ్రీనివాస్,డాన్స్మాస్టర్విక్టర్ బాబు, ప్రవీణ్,జీవన్,నితీష్,గోగుల్,హరిక,దుర్గ, సూర్యనారా యనపిల్లల తల్లిదండ్రులు పిల్లలు గ్రంథాలయ పాఠకులు అత్యధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న అందరికీ ప్రముఖ బంగారు షాపు వ్యాపారవేత్త అజిత్ జైన్ పిల్లలకు స్నాక్స్ పంపిణీ చేసారు. గ్రేడ్ వన్ లైబ్రరీ యన్కెజెఎస్ఎల్ కుమారి వందన సమర్పణ చేసారు

వేసవి శిక్షణ శిబిరాలతో విద్యార్థులకు ప్రయోజనం

పాలకోడెరు,మేజర్న్యూస్, విద్యార్థుల కు సెలవుల రోజుల్లో వివిధ పోటీ పరీక్షలు, శిక్షణ శిబిరాలు నిర్వహించడం వల్ల వారిలో ఉన్న సృజనాత్మకత బహిర్గత మవుతుందని పాలకోడేరు మండల విద్యా శాఖాధికారి పి.నాగరాజు అన్నారు. వేసవికాలం సెలవులు సందర్భంగా స్థానిక శాఖా గ్రంథాలయం లో బాల బాలికలకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం లో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విజేతలకు సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రదానం చేసారు.

జీవన విధానాన్ని మార్చేది గ్రంథ పఠనం

పెదవేగి,మేజర్ న్యూస్: గ్రంథ పఠనంతో వ్యక్తి జీవన విధానంలో గణనీయమైన మార్పును తీసుకువస్తుందని పెదవేగి గ్రామ సర్పంచ్ తాతా శ్రీరామ్మూర్తి అన్నారు. శాఖాగ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. విజ్ఞాన శిబిరం సమయంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రంథం మంచి నేస్తమన్నారు. విజ్ఞాన శిబిరం ముగిశాయని గ్రంథాలయానికి రావడం మానవద్దని, పాఠశాల మగిసిన తరువాత కొద్దిసేపైనా గంద్రాలయంలో గడిపి వెళ్ళాలని,అదే విజ్ఞానాన్ని పెంచుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రందపాలకుడు తోట అరుణ కుమార్, విశ్రాంత ఉద్యోగి కంచెన మోహనరావు, విద్యార్థులు పాల్గొన్నారు.